www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 03 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 302 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## నిరంకుశ రాచరికాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు పాపన్న
- సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:** నిరంకుశ రాచరికాలకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని బుధ వారం నాడు సీఎం స్వగృహంలో ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. వందల ఏళ్ల కిందటే రాజకీయ, సామాజిక సమానత్వానికి, సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాటాలను నడిపిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. బహుజన యోధుడికి నివాళులు అర్పించినవారిలో ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతారావు , పి.సంజీవరెడ్డి , ఇతర నేతలు తదితరులు ఉన్నారు.

# రాహుల్ ఆదేశాల మేరకు
# బిసి కులగణన

### మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి
### గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు
### మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డువద్దు
### జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 2( వెలుతురు):** రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర



*బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు.*

చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని

2 లో..

## ఢిల్లీ తెలంగాణ భవన్ లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, టీజీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, ఎంపీలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:** ఢిల్లీ తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధ వారం నాడు టీజీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ ,ఎమ్మెల్యేలు,ఎంపీలు పార్టీ ఇతర ముఖ్య నేతలతో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దోపిడీ, అవినీతి, రాచరిక వ్యవస్థ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు, ప్రజలను జాగృతం చేసి ప్రజలల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ పాపన్న అని మంత్రి పొన్నం కొనియాడారు , ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## రాజకీయ లబ్ధి కోసమే హిందూ బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

- బీజేపీ ఎమ్మెల్యే లు మహేశ్వర్ రెడ్డి,పాయల్ శంకర్ లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:** రాజకీయ లబ్ధి కోసం హిందూ బీసీ లను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి అని బీజేపీ ఎ మ్మెల్యే లు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,పాయల్ శంకర్ లు విమర్శించారు,రాష్ట్రంలో ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో కేబినెట్ లో ఎంత మంది బీసీ లకు మంత్రి పదవులు ఇచ్చారో జర చూసుకోండి అంటూ వారు అన్నారు, మొదట తెలంగాణ రాష్ట్ర కెబినెట్ మంత్రులకు సంబంధించి 6 మంత్రి పదవులు బీసీ లకు ఎందుకు ఇవ్వలేదనీ మహేశ్వర్ రెడ్డి,పాయల్ శంకర్ లు ప్రశ్నించారు ,ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,

## 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కదా?
- కాంగ్రెస్ చేతగానితనాన్ని కేంద్రంపై రుద్ది తప్పించుకోవాలనుకుంటున్నారు
- మోదీ ప్రభుత్వాన్ని అడిగి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచారా?
- మతపరమైన రిజర్వేషన్లకు మోదీ ప్రభుత్వం వ్యతిరేకమని మీకు తెలియదా?
- తెలిసి కూడా ముస్లింలను బీసీ జాబితాలో ఎందుకు చేర్చారు?
- 56 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి మోసం చేసింది కాంగ్రెస్
- 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలే లబ్ది పొందుతారు
- ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి
- బీసీలకు అదనంగా ఒరిగేది 5 శాతమేనా?
- ముస్లింలకు లబ్ధి చేకూర్చేందుకు బీసీ రిజర్వేషన్లను తెచ్చినట్లుంది
- బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంటే బీసీ సంఘాలు ఎందుకు నోరెత్తడం లేదు?
- నిలదీయాల్సింది పోయి కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీలో ధర్నా పేరుతో డ్రామాలాడుతారా?
- బీసీలు సహా తెలంగాణ సమాజమంతా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం ఖాయం
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 02:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆనాడు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోదీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోదీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారు. రాజ్యాంగ

2 లో..

## మరో 15 రోజుల్లో ఎస్ ఎల్ బి సీ
# సహాయక చర్యలు పూర్తి

- పగలు రాత్రి తేడాలేకుండా సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
- రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ , శ్రీశైలం వెలుతురు 02:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ( ఎస్ .ఎల్. బి. సి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ - ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి

2 లో..





## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను
# విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించిన కేసీఆర్
- సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో బీఆర్ ఎస్ పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు బుధవారం ఎర్రవెల్లి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నిర్వహించే మహా సభను విజయవంతం చేయాలని సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

(మొదటి పేజీ తరువాయి..)

## మరో 15 రోజుల్లో ఎస్ ఎల్ బి సీ
# సహాయక చర్యలు పూర్తి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు,

ఎస్ .ఎల్. బి. సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని , మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి, బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది.

గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్ లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం. కలెక్టర్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, విపత్తు నిర్వహణాధికారి, ఎస్పీ తదితరులు అన్ని వేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఈ సంఘటనలో ఇంతవరకు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ఈ ప్రమాదం నేపధ్యంలో టన్నెల తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపడతాం. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆలోచనలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఇందిరమ్మ పభుత్వ హాయాంలోనే సాగునీటిని అందిస్తాం

ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నారు, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోంది.

ఏదిఏమైనా ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగడం దురదృష్టకరమని మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి సతీ సమేతంగా శ్రీశైలం భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

- సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు: బోర్డు

**హైదరాబాద్,ఏప్రిల్2( వెలుతురు):**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# ముస్లింల సంక్షేమానికి వక్ఫ్ ఆస్తులు

- వక్ఫ్ సవరణకు మద్దతు ఇచ్చిన టిడిపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్2( వెలుతురు):**

వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా ముస్లింల సంక్షేమానికి వినియోగించాలన్నదే తమ డిమాండ్ అని తెలుగుదేశం పార్టీ స్పష్టం చేసింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో టీడీపీ ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. వక్ఫ్ కు రూ.1.2 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని అన్నారు. ఈ ఆస్తులు దుర్వినియోగానికి గురయ్యాయని తెలిపారు. ఈ ఆస్తిని ముస్లింల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం ఉపయోగించాలని తమ పార్టీ కోరుతోందన్నారు. దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. జేపీసీని డిమాండ్ చేసిన మొదటి పార్టీ తమదే అని పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. 97 లక్షలకు పైగా కమ్యూనికేషన్లు జరిగాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు 14 సవరణలతో వచ్చిందని.. తమ పార్టీ మూడు సూచనలు ఇచ్చిందన్నారు. ముస్లింల ప్రయోజనాలను కాపాడే మూడు సూచనలను ఆమోదించారన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు కూర్పును నిర్ణయించడానికి, నియమాలను రూపొందించ డానికి రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ ఇవ్వాలని తాము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తాము వక్ఫ్ సవరణ బిల్లును మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

- అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి,ఏప్రిల్ 2( వెలుతురు):**

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు మర్యాదపూర్వకంగా సిఎ చంద్రబాబును కలిశారు.

# రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి..)

పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు... ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు.

నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బీఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బీజేపీపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇది ముమ్మాటికీ పలాయనవాదమే. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ ముమ్మాటికీ వ్యతిరేకం. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించింది. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ది పొందితే, బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే. ఈ లెక్కన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బీసీలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బీసీ సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో క్రుషి చేయాలని కోరుతున్నా...

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

- పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
- నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి
- పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 2( వెలుతురు):**





రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-౦బాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటర్ప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

- సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్దాలు
- తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు
- స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి
- స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్

**అమరావతి,ఏప్రిల్2( వెలుతురు):**



చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు.. వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీ-సీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్పై.. ఎంపీటీ-సీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీ-సీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీ-డీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటు-ంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.క్ష దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

- మంత్రి కోమటి రెడ్డి

- రాష్ట్రంలో భవిష్యత్తులో వాయు సేనా శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,, ఏప్రిల్ 2:**
ఆదిలాబాద్‌లో నిర్మించనున్న విమానాశ్రయానికి భారత వాయుసేన అనుమతి లభించినట్లుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు, ఆరు నెలల్లోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతి లభించడం తెలంగాణ ప్రభుత్వ కృషికి నిదర్శనమనీ మంత్రి వెంకట్ రెడ్డి చెప్పారు, భవిష్యత్తులో రాష్ట్రామ్ లో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు లేఖలో వాయుసేన తెలిపిందనీ మంతి వెంకట్ రెడ్డి చెప్పారు, తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులు మంజూరీ చేస్తున్నట్లు వాయుసేన అధికారులు ఉత్తర్వులు జారీచేశారనీ మంత్రి వెల్లడించారు,ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి,ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అను గుణంగా ఒక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించిందనీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు,

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:**
మనం ఎంతనో మనకి అంత అనే నినాదం తో తెలంగాణ చట్ట సభలో ఆమోదం పొందిన బీసీ ల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలి అని ఢిల్లీ లో బీసీ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని దీనికి సంబంధించిన అసెంబ్లీ తీర్మానం కూడా ఆమోదించిందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ 42 శాతం రిజర్వేషన్లు అమలు కు మద్దతు తెలిపి కేంద్రం నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు,అన్ని వర్గాలు,రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఇందుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాలని సీఎం డిమాండ్ చేశారు, ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ జాగాలో చెట్లు పెరుగుతే అడవి అవుతుందా

- హెచ్‌సియూ భూముల్లో ఇంచు కూడా తీసుకోలే: జూపల్లి



**హైదరాబాద్,ఏప్రిల్ 2( వెలుతురు):**
సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. హెచ్‌సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని తేల్చి చెప్పారు. అయితే, ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడిందని పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు అన్నారు. ఇక, హెచ్‌సీయూలో చెట్లు- పెరిగితే అడవి అయిపోతుందా అని ప్రశ్నించారు. ఇక, 20 సంవత్సరాల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు- పెరుగుతాయి కదా అని మంత్రి జూపల్లి తెలిపారు. పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇక్కడ భూమి తీసుకున్నందుకు మరో చోట భూమిని యూనివర్సిటీ-కి ఇచ్చారని తెలిపారు. 400 ఎకరాల భూమి వెనక పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

# వేవ్స్-2025కు చిలీకి ఆహ్వానం

## చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ పర్యటన సందర్భంగా ఆ దేశ మంత్రి కరోలినా అరెడోండోను కలిసిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్



**వెలుతురు పిఐబీ ఢిల్లీ 02 ఏప్రిల్ 2025:**
చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ అయిదు రోజుల భారత పర్యటనలో భాగంగా.. ఆ దేశ సంస్కృతి, కళలు, వారసత్వ మంత్రి శ్రీమతి కరోలినా అరెడోండోతో కేంద్ర సమాచార, ప్రసారాలు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ సమావేశమయ్యారు. వేవ్స్-2025కు చిలీని ఆహ్వానించిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ప్రధానంగా మే 1 నుంచి 4 వరకు జరగబోయే ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు (వేవ్స్)తోపాటు పలు అంశాలపై గౌరవ మంత్రి చర్చించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించిన గౌరవ మంత్రి.. భారతీయ శిల్పకళా నైపుణ్యాన్ని చాటేలా ఉన్న చిత్రపటాన్ని శ్రీమతి కరోలినా అరెడోండోకు బహూకరించారు. చిలీ రాయబార కార్యాలయ మూడో కార్యదర్శి శ్రీ మార్టిన్ గోర్మాజ్ సహా ఆ దేశ ప్రతినిధి బృంద సభ్యులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. విదేశీ వ్యవహారాల శాఖ అండర్ సెక్రటరీ శ్రీ లక్ష్మీ చంద్ర, సమాచార- ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (చలనచిత్రాలు) డాక్టర్ అజయ్ నాగభూషణ్ ఎం.ఎన్ కూడా పాల్గొన్నారు.

మరింత బలోపేతమవనున్న భారత్ - చిలీ సహకారం

చిలీ అధ్యక్షుడు శ్రీ గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ ఏప్రిల్ 1 నుంచి 5 వరకు అధికారికంగా భారత పర్యటనలో ఉన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన చేపట్టారు. న్యూఢిల్లీతో పాటు ఆగ్రా, ముంబయి, బెంగళూరు నగరాల్లో అధ్యక్షుడు బోరిక్ పర్యటించనున్నారు. అధ్యక్షుడు బోరిక్ భారత పర్యటనకు రావడం ఇదే తొలిసారి. రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించడం లక్ష్యంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం దిశగా చర్చలను ప్రారంభించాలని గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, చిలీ అధ్యక్షుడు శ్రీ గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ అంగీకారానికి వచ్చారు. ఖనిజాలు, ఇంధనం, రక్షణ, అంతరిక్షం, వ్యవసాయం వంటి కీలక రంగాలను పరస్పర సహకారానికి అపార అవకాశాలున్న రంగాలుగా గుర్తించి, వాటిపై చర్చించారు. యోగా, ఆయుర్వేదానికి చిలీలో పెరుగుతున్న ప్రజాదరణ.. రెండు దేశాల మధ్య సాంస్కృతిక వినిమయానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలకు ఆరోగ్య రక్షణ అంశం ఆశాజనకమైన మార్గంగా నిలిచింది. విద్యార్థి వినిమయ, ఇతర కార్యక్రమాల ద్వారా.. సాంస్కృతిక, విద్యా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఇద్దరు నేతలూ స్పష్టం చేశారు.

# ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు ,ఎంపీలు ఇతర ముఖ్య నేతలు







**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 02:**
ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ సాధన కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. ప్రస్తుతం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమోదం కోసం చేపడుతున్న కార్యక్రమం, సర్వాయి పాపన్న గారి పోరాట స్ఫూర్తిని మరింత పెంచుతుంది. బీసీలకు న్యాయం చేయడం కోసం రాహుల్ గాంధీ గారు బీసీ డిక్లరేషన్ ప్రకటించి మొదటి అడుగు వేశారు. ఆయన ఆదేశాల ప్రకారం, రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనను పూర్తి చేసి, ఉభయ సభల్లో ఆమోదం తెలిపిన ఘనత సాధించింది. ఇప్పుడు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా బీసీ కులగణన నిర్వహించి, పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

# గల్లీలో ఖాకీల పాలన- ఢిల్లీలో కాంగ్రెస్ నేతల లాలన

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:**
బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బుధ వారం జరిగిన మీడియా సమావేశంలోబిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు ,అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి అప్పగించి, తమ నేతలు ఢిల్లీ వెళ్లి రాచకార్యం నడుపుతున్నారాని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు, రాష్ట్రంలో విద్యార్థులను, ఉద్యమకారులను, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను యథేచ్ఛగా అరెస్టు చేస్తున్నారు.నిన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్, ప్రతిపక్ష ఎమ్మెల్యేల అరెస్టులు జరిగాయి. అయితే, కాంగ్రెస్ మంత్రులు మాత్రం 400 ఎకరాల భూముల అమ్మకంపై చర్చించుకుంటూ ఆనందంగా, సరదాగా గడిపారు.బీసీ రిజర్వేషన్లపై మరోసారి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ నేతలు ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారు.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ "కామారెడ్డి డిక్లరేషన్" ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని హామీ ఇచ్చి, అమలు చేయలేదనీ కాసం విమర్శించారు, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బీసీలను అనేక రకాలుగా మోసం చేసినది కాంగ్రెస్ పార్టీ.1952లో తెలంగాణలో 102 శాసనసభ స్థానాల్లో బీసీలకు కేవలం 9 సీట్లు మాత్రమే ఇచ్చారు. అప్పట్లో కూడా అధికారంలో కాంగ్రెస్ పార్టీయే ఉంది. 2023లో 119 అసెంబ్లీ స్థానాల్లో బీసీల ప్రాతినిధ్యం కేవలం 19 మంది మాత్రమే.బీఆర్ఎస్ పార్టీ 2014లో 20 బీసీ అభ్యర్థులకు, 2018లో 22 మందికి మాత్రమే టికెట్లు ఇచ్చింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే బీసీలకు మోసం చేశాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారనీ ఆరోపించారు, కాంగ్రెస్ 2022లో "ఉదయ్ పూర్ డిక్లరేషన్"లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి 2 అసెంబ్లీ సీట్లు బీసీలకు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ 2023 ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు కేవలం 22 టికెట్లు మాత్రమే ఇచ్చారు. అసలు 34 సీట్లు రావాల్సింది. ఇవి కూడా ముస్లిం ప్రాధాన్యత ఉన్న పాతబస్తీ ప్రాంతాల్లోనే ఇచ్చారు.ఏఐసీసీ తీర్మానాన్ని ఉల్లంఘించింది రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీయే.6 గ్యారంటీలు అమలు చేయకుండా, ప్రజలను మోసం చేస్తోందనీ కసం పేర్కొన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు 42% రిజర్వేషన్లు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు అమలు చేయడం లేదు? బీసీల కోసం ప్రాణమిస్తానన్న రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో కేవలం ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించారు.బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఢిల్లీలో ధర్నాలు చేస్తూ నాటకాలు ఆడుతోంది. 9వ షెడ్యూల్ పేరుతో కాంగ్రెస్ మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తోంది.శాస్త్రీయంగా తెలంగాణలో బీసీల జనాభా 51% అయినా, 46% మాత్రమేనని తక్కువగా విమర్శించారు .బీసీ జాబితాలో 10% ముస్లింలను చేర్చేందుకు కుట్రపన్నినది కాంగ్రెస్ పార్టీ. ముస్లిం ఓటుబ్యాంకు రాజకీయం కోసం బీసీలనుతాకట్ టుపెడుతున్నారు.6 గ్యారంటీలు అమలు చేయకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని తెలిసీ కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట వాగ్దానం చేసింది.తన జీవితం బీసీలకు అంకితమంటూ గొప్పగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గంలో కేవలం ఇద్దరు బీసీలకే అవకాశం కల్పించారు. బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకుని ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నా చేస్తోంది..? కేవలం బీసీలను మోసం చేయడానికి మాత్రమే.కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో రూ. 11 వేల కోట్లు పెట్టింది. మరి అందులో ఎన్ని నిధులు కేటాయింపులు జరిగాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలనీ కాసం డిమాండ్ చేశారు



బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఢిల్లీలో ధర్నాలు చేస్తూ నాటకాలు ఆడుతోంది.9వ షెడ్యూల్ పేరుతో కాంగ్రెస్ మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తోంది. శాస్త్రీయంగా తెలంగాణలో బీసీల జనాభా 51% అయినా, 46% మాత్రమేనని తక్కువగా చూపించారు.బీసీ జాబితాలో 10% ముస్లింలను చేర్చే కుట్రపన్నింది కాంగ్రెస్ పార్టీ అని వెంకటేశ్వర్లు విమర్శించారు,ముస్లిం ఓటుబ్యాంకు రాజకీయం కోసం బీసీలను తాకట్టుపెడుతున్నారు.రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీలకు ఈ న్యాయం చేయగలరా?రాష్ట్ర ప్రభుత్వమే 42% రిజర్వేషన్లను అమలు చేయగలదు. దీనికి 9వ షెడ్యూల్ అవసరం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకే బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం ఉంది.కులగణన శాస్త్రీయ పద్ధతిలో పూర్తయిందని చెప్పిన కాంగ్రెస్, 42% రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వడం లేదు? స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉంది.బీసీల్లో ముస్లింలను కలిపేందుకు తెలంగాణ ఏమైనా ప్రయోగశాలనా..? రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. రేవంత్ రెడ్డికి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. బీసీ జాబితాలో ముస్లింలకు సంబంధం లేకుండా 42 శాతం బీసీలకే రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించగలరా..?9వ షెడ్యూల్ కు సంబంధం లేకుండా... స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంది. ఆ విషయం తెలిసీ కూడా 9వ షెడ్యూల్ ను అడ్డుపెట్టుకుంటోంది, రాజ్యాంగంలో రాష్ట్రాలకు కొన్ని ప్రత్యేకమైన అధికారాలు ఉన్నాయి. ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16(4) ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా ఇతర సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తే.. వారికి సరైన ఆధారాలతో జనాభా లెక్కలతో శాస్త్రీయమైన పద్ధతిలో గుర్తించి రిజర్వేషన్లు ఇవ్వొచ్చని పేర్కొంది. మరి, కులగణన ప్రకారం శాస్త్రీయంగా అన్ని వివరాలు ఉన్నాయని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదు..? ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయి. 1973వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఆర్టికల్ 243 (%ూ%) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల రిజర్వేషన్ల వివాదాలను న్యాయస్థానాల్లో సవాలు చేయకూడదనే నిబంధనను చేర్చారు.మరి దీన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు మర్చిపోయింది..? కేంద్రంపై నెపం నెట్టాలని ప్రయత్నం చేయడమానికి మాత్రమే.9వ షెడ్యూల్డ్ లో చేర్చడం, రాజ్యాంగ సవరణ, ఢిల్లీ దండయాత్ర అనే కొత్త పల్లవి ఎత్తుకుని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కొత్త ఎత్తుగడలతో బీసీలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ.. 9వ షెడ్యూల్ అని చెప్పడమే.. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకూడదని, సాగదీసే వ్యవహారం.బీసీ రిజర్వేషన్లు 50% మించకుండా ఉండాలని చెప్పిన ఇందిరా సహానీ కేసు (1992)లో సుప్రీం తీర్పు విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు మరిచిపోయింది? మరి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టు తీర్పు విషయంలో మరోసారి అప్పీల్ కు వెళ్లలేదు..? న్యాయం కోసం పిటిషన్ వేయలేదు..? కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. బీసీ రిజర్వేషన్ల అమలు అంశాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చినప్పటికీ ఇది అమలుకు నోచుకోదు.1973 తర్వాత 9వ షెడ్యూల్ లో చేర్చిన వాటిపై సుప్రీంకోర్టుకు న్యాయసమీక్ష చేసే అధికారం ఉందని కోర్టు తెలిపింది. 9వ షెడ్యూల్ ను చూపించి, ఢిల్లీలో బీసీ గర్జన పేరిట కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టేలా, బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తోంది.జిత్ నా ఆవాదీ, ఉత్ నా భాగీదారీ" అంటూ రాహుల్ గాంధీ నినాదాలు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి కూడా ఇదే మాట్లాడుతున్నడు. మరి ఆ నినాదం ప్రకారం మీరు 42 శాతమే బీసీలకు రిజర్వేషన్లు అని ఎందుకు చెబుతున్నట్లు..? ఎంతవరకు వీలుంటే అంతమేరకు రిజర్వేషన్లు పెంచవచ్చు కదా..!టీడీపీ కి ఆగస్టు నెల గండం ఉండేది.. రేవంత్ రెడ్డి కి మే నెల గండం ఉంది. అందుకే రేవంత్ రెడ్డి 41 సార్లు ఢిల్లీ వెళ్లాడు. బీసీ గర్జన పేరిట ఢిల్లీకి వెళ్లి, తన పదవి కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్టాన్ని బతిమిలాడుకునేందుకే వెళ్లినట్లు అనుమానం కలుగుతోంది. బీసీలకు ఏనాడు మేలు చేయని కాంగ్రెస్ పార్టీని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. రాహుల్ గాంధీ కేంద్రంలో.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీ ద్రోహులు అంటూ కాసం మండిపడ్డారు,కాంగ్రెస్ పార్టీ బీసీ జాబితాలో 10 శాతం ముస్లింలను చేర్చి గంపగుత్తగా బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తోంది.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మొదట మంత్రివర్గంతో పాటు కార్పొరేషన్ చైర్మన్లలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించి, ఆ తర్వాత బీసీల గురించి మాట్లాడాలనీ కాసం అన్నారు ,కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని మోదీజీ పై ఇష్టానుసారంగా విమర్శలు చేస్తే సహించేది లేదు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ ప్రజలకు అర్థమైంది.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీ ద్రోహిగా నిరూపితమైందనీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు.

## సంపాదకీయం..

# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్యం, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷-కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండలు తీవ్రం

- క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు




**హైదరాబాద్,ఏప్రిల్2( వెలుతురు):**

వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

కూలర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్

- ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం
- వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ



**న్యూఢిల్లీ,ఏప్రిల్2( వెలుతురు):**

భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు-, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లి మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

# 2న ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం




**విజయవాడ,ఏప్రిల్2( వెలుతురు):**

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. 2008 నుంచి దీనిని ఆచరిస్తున్నారు. ఆటిజమ్ పై 18 డిసెంబర్ 2007 న ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. ఈ వ్యాధితో బాధపడే పెద్దలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాలను మెరుగుపరచి, వారికి తోడ్పాటును అందించడం కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆటిజమ్ అంటే.. కొందరు పిల్లలు ఎవరితోనూ కలవకపోవటం, ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతుండటం, సరిగా మాట్లాడలేకపోతుండటం వంటి భిన్న లక్షణాలను కలిగి ఉంటే వారికి ఆటిజమ్ ఉన్నట్టు. ఆటిజమ్ భిన్న విభాగాలకు విస్తరించిన ఎదుగల సమస్య. దీన్నే పర్వేసివ్ డెవలప్‌మెంటల్ డిజార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కనబడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్తమవుతుంది.గుర్తించేదెలా. మరీ చిన్నవయసులో.. అకారణంగా నిరంతరంగా ఏడ్వటం గంటల తరబడి స్తబ్దుగా ఉండటం.. తల్లి దగ్గరకు తీసుకుంటున్నా పెద్దగా స్పందించకపోవటం.. పరిచిత వ్యక్తులను చూడగానే నవ్వక పోవటం? తల్లిదండ్రులు రమ్మని చేతులు చాచగానే ఉత్సాహంగా ముందుకు రావాల్సిన పిల్లల్లో అలాంటి స్పందనలేవీ కనిపించకపోవటంకాస్త పెద్దవయసులో..? మిగతా పిల్లలతో కలవకపోవటం పిలిస్తే పలకకపోతుండటం.. పెరిగే కొద్దీ ఒంటరిగా ఉండటానికే ఎక్కువగా ఇష్టపడుతుండటం..మనుషుల కంటే బొమ్మలు, వస్తువుల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటం ఎవరైనా పలకరించినా వెంటనే సమాధానం ఇవ్వకపోవటం? కళ్లలో కళ్లు పెట్టి చూడకపోతుండటం.. ముఖంలో భావోద్వేగాలేవీ చూపించకపోతుండటం స్పీచ్ థెరపీ, లాంగ్వేజ్ స్టిమ్యులేషన్:? ఒక పద్ధతి ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకూ పిల్లలతో మాట్లాడుతుండటం, సంభాషణా సామర్థ్యం పెరిగేలా చూడటం అవసరం. దీనికి స్పీచ్ థెరపీ దోహదం చేస్తుంది. కళ్లలో కళ్లు పెట్టి చూడటాన్ని అలవాటు చేసేందుకు శిక్షణ, అలాగే మలమూత్ర విసర్జన కోసం టాయ్ లెట్ ట్రైనింగ్ వంటివన్నీ పద్ధతి ప్రకారం నేర్పిస్తారు. క్రమేపీ స్థాయులను పెంచుకుంటూ వెళతారు. దీంతో మెదడులో లోపం క్రమేపీ సర్దుకుంటుంటుంది.

## దయచేసి ఆ భూములను కాపాడండి

- సిఎం రేవంత్‌కు రేణూదేశాయ్ వినతి

**హైదరాబాద్,ఏప్రిల్2( వెలుతురు):**

కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యవరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రెటీ-లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ' తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం ఐఈ÷ఖ భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను. కానీ నా పిల్లలు అలాగే మన అందరి పిల్లలకు ఆక్సిజన్ అలాగే త్రాగునీరు కావాలి. అవును మాకు అభివృద్ధి కూడా కావలి, మాకు ఐటి పార్క్స్, భారీ భవనాలు, వరల్డ్ క్లాస్ సదుపాయాలు కావాలి. కానీ ఈ 400 ఎకరాల ప్రకృతిని, ఫారెస్ట్ ను ధ్వసం చేయకుండా ఆపడానికి మీకు ఏదైనా అవకాశం ఉంటే వెంటనే ఆపేయండి. మీరు పరిపాలిస్తున్నఈ రాష్ట్ర సిటిజన్‌గా అడుగుతున్న ఎదో ఒకటి చేయండి. మన దగ్గర ఎన్నో ఇతర భూములు ఉన్నాయి. మీరందరు నాకంటే ఏంతో సీనియార్స్. మీకు నాకంటే ఏంతో అనుభవం ఉంది. ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇందులో నా స్వార్థం లేదు. ప్లీజ్ ఒకసారి ఆలోచించండి. గతంలో జరిగిన అబివృద్ధి వలనే ఈ రోజు మనం ఇక్కడ ఉన్నాం. కానీ ఆ 400 ఎకరాలు దయచేసి వదిలేయండి. ఒక తల్లిగా అభ్యర్థిస్తున్నాను సదరు అధికారులు ఈ విషయంలో మరోసారి ఆలోచించండి. ఈ నిర్ణయాన్నివెనక్కి తీసుకుంటే మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విన్నవిస్తూ రేణుదేశాయ్ వీడియో రిలీజ్ చేసారు.



## వెంకటేశ్వర కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

- కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, ఏప్రిల్ 2:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీవాసులతో కలిసి నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను బుధ వారం నాడు పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి వెంకటేశ్వర కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు, అలాగే కాలనీలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో మిగిలి ఉన్న వీధుల్లో కూడా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కు విజ్ఞప్తి చేయడంతో సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా వెంకటేశ్వర కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు నవ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

## 26.55కోట్లతో బేగంపేట్ రైల్వే స్టేషన్

- తుది దశ లో నూతన భవననిర్మాణం పనులు





**వెలుతురు, బేగంపేట్. ఏప్రిల్ 02 :**
హైదరాబాద్ బేగంపేట్ లోని రైల్వే స్టేషన్ కు నూతన భవన నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 26.55కోట్లతో నిధులను వెచ్చించి నిర్మాణం చేపట్టిన పనులు తుది దశ చేరాయి అదే విధంగా తెలంగాణ రాష్టంలో బేగంపేట్ రైల్వే స్టేషన్ తో పాటు మరో 39 రైల్వే స్టేషన్ల కు కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ పనులకు రూ.2.711కోట్లతో అధినికరణ, అన్నింటా రెండేసి ఎస్కా లెటర్లు, లిఫ్ట్ లతో పాటు 12మీటర్ల పుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తున్నారు. బేగంపేట్ తో పాటు వరంగల్, హై టేక్ సిటీ, ఖమ్మం తదితర రైల్వే స్టేషన్లు నిర్మాణం పనులు కీలక దశ కు చేరుకున్నాయి,ఈ స్టేషన్లలో అన్ని ఆధునికరణ, ఇతర మౌలిక సదుపాయాలు, ఇతరాత్ర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా పనులను ముమ్మరం చేశారు ,బేగంపేట్ రైల్వే స్టేషన్ నుంచి ప్రధానంగా బెంగుళూరు, పూణే, గుంతకల్లు, తిరుపతి, ముంబయి, నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు,ఈ నిర్మాణ పనులు పూర్తి అయితే రైల్వే ప్రయాణికులకు అసౌకర్యాలు తీరు తాయి,ఈ నూతన రైల్వే స్టేషన్ నిర్మాణాల ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని రైల్వే అధికారులు తెలిపారు.

## బహుజనుల రాజ్యాధికారం కొరకు పాటుపడిన మహానుభావుడు పాపన్న గౌడ్...

- కాంగ్రెస్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్




**కూకట్ పల్లి ఏప్రిల్ 2 వెలుతురు:**
బహుజనుల రాజ్యాధికారం కొరకు పాటుపడిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు దొంతి లష్మినారాయణ గౌడ్ పర్యవేక్షణలో మియాపూర్ అల్విన్ చౌరస్తా లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకాంత గౌడ్ పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొఘలుల పై 350 ఏళ్ల క్రితమే పోరాడి, బడుగు బలహీన వర్గాల అణిచివేతను ,మొఘలుల నిరంకుశ పాలనను వ్యతిరేకించి, బహుజనులకు కూడా రాజ్యాలు పాలించే సత్త ఉందని నిరూపించి గోల్కొండ ను జయించిన తొలి తెలంగాణ బహుజన రాజు, బహుజన వీరుడు, సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని పలువురు ప్రముఖులు, గౌడ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హెచ్ సి యు విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకోం..

- జనసేన నాయకుడు ప్రేమ కుమార్...

**కూకట్ పల్లి ఏప్రిల్ 2 వెలుతురు:**



రాష్ట్ర ప్రభుత్వం హెచ్ సి యు విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకోం అని కూకట్పల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ భూములను అమ్ముతేనే ఖజానా నిండుతుందా..పర్యావరణ పరిరక్షణ లో ప్రభుత్వానికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం వారిపై కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. విద్యార్థులపై వెంటనే కేసులు కొట్టివేయాలన్నారు. అంతేకాకుండా హెచ్ సి యు 400 ఎకరాల భూమి ఆక్రమణ ఆపివేయాలనీ లేనిచో జనసైనికులు ఉద్యమించడం తప్పదు అని హెచ్చరించారు.

## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేయాలి

- సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తక ఆవిష్కరణ పంపిణీ కార్యక్రమం
- ఒక నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం అందజేత
- శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్

**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 2**
శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ముదిరాజ్ సంక్షేమ






సంఘం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తకావిష్కరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కీర్తిశేషులు బీసీ నాయకులు జర్నలిస్టు మందుల నరసింహస్వామి కుమారుడైన శ్రీ నిశాంత్ ఈ పుస్తకాన్ని రచించడం జరిగింది ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడు అని పేర్కొన్నారు. మొగల్ కుదుబ్షా చక్రవర్తులు అణగారిన ప్రజలను పీడిస్తూ మాన ప్రాణ లను కబళిస్తుంటే పాపన్న గౌడ్ వారిని కాపాడడం కోసమే జీవితం అంతా పోరాటం చేశాడని కొనియాడారు. గీతా కార్మికులకు కీర్తిని అందించి గోల్కొండకు రాజైన పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. శంకర్పల్లి చౌరస్తాలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలని జిల్లా గౌడ సంఘానికి శంకర్పల్లి మండల సంఘానికి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లా గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీశైలం గౌడ్ రామకృష్ణ గౌడ్ రామకృష్ణ గౌడ్లు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పుస్తకాన్ని రాసిన నరసింహస్వామి తనయుడు శ్రీ నిశాంత్ పేరు చిరకాల ఉంటుందని అభినందించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన శంకర్పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులను నరేష్ కుమార్ ను ఎంతో ప్రశంసించారు. సామాజిక కార్యకర్త శృతి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవిత చరిత్రలలోని సాహసాలను కొనియాడారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మరకత శివలింగ భక్తులు ఆలయ పున నిర్మాణ స్వీకారకులు గా కోటి దీపోత్సవం లో రాష్ట్ర స్థాయి అవార్డు పొందడమే గాక తెలంగాణ ప్రభుత్వం నుండి కూడా ఉత్తమ పురస్కార ప్రతిభా అవార్డును పొందిన సమాజ సేవకుడని కొనియాడారు. టీచర్ కళావతి మాట్లాడుతూ. పాపన్న గౌడ్ చరిత్రలను నేటితరం పిల్లలు అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ జయరాం రెడ్డి జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి కోశాధికారి నరసింహ గౌడ్ సభ్యులు ఏం నాగమణి, మహేందర్ రెడ్డి, కరాటే రవి,పర్వేద , కండక్టర్ రాజు ,మాణిక్యం, మండల గౌడ సంఘం ముఖ్య నాయకులు సత్యనారాయణ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సట్ట గళ్ళ రాములు గౌడ్, శివశక్తి ప్రెసిడెంట్ సాయి కుమార్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , టీచర్ సామాజిక కార్యకర్త ప్రేమ్ కుమార్ గౌడ్, ముకుందం గౌడ్, పాండు గౌడు, రాంపాల్ , జి నారాయణ గౌడ్, ఆదిత్య, చరణ్ , విద్యార్థులు, పాల్గొన్నారు.

**సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సహాయం**

పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన పేరిట ఒక నిరుపేద మహిళకు సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించడంతో , స్పందించిన మండల జిల్లా, గీతా కార్మిక సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ , మరికొందరు మానవత్వంతో ఆర్థిక సహాయం అందించడం విశేషం.

## పేద ప్రజల పెన్నిధి కాంగ్రేస్ సర్కార్

- ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, ఏప్రిల్ 2:**



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండల పరిధిలోని గండి చెరువు గ్రామంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభం అయ్యింది,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకుబుధవారం గండి చెరువు గ్రామంలో స్థానికంగా ఉన్న రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి ,స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేన రెడ్డి డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి రేషన్ దుకాణం ఏజెంట్ భాగ్యమ్మ పాల్గొన్నారు .దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో పేద ప్రజలు గుండె చప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రభుత్వం ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి కొండలు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్స్ శ్రీశైలం లలిత శేఖర్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుర్రం రంగారెడ్డి రాజు గౌడ్ బరిగెల రాము లలిత గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క మాధవరెడ్డి సిహెచ్ చారి కారోబార్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది యూత్ కాంగ్రెస్ జి. రవి మరియు గ్రామపెద్దలు.. మహిళలు.. యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం

- సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి
- బావుండ్లపల్లి బాలరాజు జిల్లా ఉపాధ్యక్షులు మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 2**
ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి, మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా, పోరాటం చేయాలి.భారత రాజ్యాంగంలో, చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాండ్ల పెల్లి బాలరాజు మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్ అన్నారు. స్థానిక సుభాష్ సెంటర్ వద్ద.జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరఫున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ఆధాని,అంబానీ లాంటి కొద్ది మంది ధనవంతుల చేతుల్లో సంపద పోగు పడుతుందని అందుకు కేంద్ర BJP ప్రభుత్వం పూర్తి గా వారికి ఊడిగం చేస్తుందన్నారు. పేదల సంఖ్య పెరుగుతూనే ఉందని, ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సర్వాయి పాపన్న , కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కునూరు మల్లేశం. మండల కోశాధికారి మునుకుంట్ల లేనిన్, గుణగంటి మల్లేశం, గంగపురం వెంకటయ్య, భూపతి నరసింహ, పల్లె మల్లేశం, బాండ్లపల్లి సత్యం, అంతటి మల్లేశం, కొండ శేఖర్, చెరుకు నరసింహ, గంగాపురం శంకరయ్య, గోపగోని గోపాల్, బాలగోని సత్తయ్య, కోనూరు మల్లేశా, చిన్న కాటమయ్య, బొడిగె తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఘన నివాళులు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 2 :**
బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు , మొగులయి అరాచకాల్ని ఎదురించిన అభినవ శివాజి శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా గౌడ యువజన సంఘము ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నివాళు లు అర్పించండం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్,గౌడ సంఘము అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్,గౌడ సంఘము నాయకులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ , మొగుదల రమేష్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,బొడిగే బాలకృష్ణ,దిండు భాస్కర్ గౌడ్,సందగళ్ల సతీష్,ఉడుగు రమేష్,తొర్పునురి రవి, చెరుకు లింగస్వామి,ఉప్మాగుల నాగరాజు గౌడ్,శేఖర్ ,చేవగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 02:**
సంస్థాన్ నారాయణపురం మండలం శేరిగూడెం, కంకణాలగూడెం గ్రామ ప్రజలు తాగు నీటి సమస్య తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి రాగానే. తన సొంత నిధుల తో కొద్దీ రోజుల క్రితం బోరు వేయడం జరిగింది. దానికి సంబందించిన పంపు మోటార్ బిగించి ఈరోజు నుండి మన కంకణాలగూడెం లో నీళ్ల కోరత రాకుండా చేయడం జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి శేరిగూడెం,కంకణాలగూడెం గ్రామ ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రటరీ సుభాష్ చంద్రబోస్, ఆర్. డబ్ల్యూ జూనియర్ అస్టెంట్ ఏం.డి యూసప్, ఐ.ఎన్.టి.యు.సీ జిల్లాఉపాధ్యక్షుడు కంకణాలగూడెం మాజీ సర్పంచ్ కరెంటోతు ప్రజ్ఞానాయక్,మాజీ సర్పంచ్ శైలజ సత్యనారాయణ సిరిపంగి పెంటయ్య, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 02:**
సంస్థాన్ నారాయణపురం మండలం లోని చిమిర్యాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్ గౌడ్ ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడిగా బహుజనుల హక్కుల కోసం పోరాడిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకే దక్కిందని అన్నారు.తొలి తెలుగు బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను హస్తగతం చేసుకుని,ముస్లిం రాజును నేల నాకించి పాలన చేసిన మొనగాడు సర్దార్ సర్వార్ పాపన్న గౌడ్.మొగలాయీ పరిపాలన కు వ్యతిరేకంగా పోరాడిన



దక్షిణ భారత సింహంగా పేరుగాంచాడు . పీడిత వర్గ పోరాట యోధుడు, మొట్టమొదట గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడు అని అతని వీరత్వాన్ని గుర్తు చేశారు.మొదటి బహుజన నాయకుడు,21 కోటలు కట్టి బహుజనులకు విముక్తి చేసిన మొట్టమొదటి స్వతంత్ర రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మొగుదాల స్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు సుర్వి చిన్న వెంకటేశం గౌడ్, ముప్పిడి జంగయ్య బొడిగ పెద్ద అంజయ్య, సురివి కృష్ణయ్య, మోగదాల యాదయ్య, మొగుదాల కృష్ణయ్య, సురవి కిరణ్, సుర్వి నరేష్, మొగుదాల సురేష్ , కిరణ్ ఎల్.ఐ.సి ,నర్సింహా, జంగయ్య, సత్తయ్య, స్వామి, అరవింద్.

# త్రాగునీరు ఎద్దడి పై బిజెపి ధర్నా

## మహిళల ఆధ్వర్యంలో బిజెపి త్రాగునీటి సమస్యపై పోరాటం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 2 :** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో త్రాగునీరు సమస్య మీద చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. మున్సిపాలిటీ 20 వార్డులలో మంచినీటి సమస్య చాలా విపరీతంగా ఉన్నది. ఈ విషయము మున్సిపల్ కార్యాలయంలో గతంలో విన్నవించడం జరిగినది అయినా కానీ ఇంతవరకు సమస్యను పరిష్కరించకపోవడంతో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ మరొక్కసారి పెద్ద ఎత్తున అన్ని వార్డులలోని 500 మంది మహిళలతో చౌటుప్పల మున్సిపాలిటీ ఆవరణ లో గల గాంధీ పార్క్ నుండి బస్టాండ్ మీదుగా చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం బార్ షాపుల మీద ఉన్న ధ్యాస, ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో లేదు. భారతీయ జనతా పార్టీ డిమాండ్ ఏమనగా ఇది ఏప్రిల్ ఆరంభం మాత్రమే మండు వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చేయాలని ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు 20 వార్డులకు సరఫరా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తు, సంబంధిత మున్సిపల్ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ విన్నవించుకోవడం జరిగింది. త్రాగునీరు సమస్య తీర్చని యెడల భారతీయ జనతా పార్టీ అన్ని వార్డులలోని మహిళలతో కలెక్టర్ కార్యాలయం నీ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే అయినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసమే తపిస్తున్నారు తప్ప, పని చేయడం లేదు అని దుయ్యబట్టారు. నాకు హోంశాఖ పదవి వస్తే తప్ప నేను మునుగోడు ప్రజలను కలుసుకోలేను అన్న ధ్యాసలో ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి ఉన్నారు ఎందుకంటే ఎలక్షన్ వచ్చినప్పుడు తప్ప ప్రజా సమస్యల మీద రాజగోపాల్ రెడ్డి ఏప్పుడు దృష్టి సారించలేదు, పోలీసులు ఉంటే తప్ప నేను మునుగోడు అసెంబ్లీలో తిరగలేను అని మంత్రి పదవి కోసం పాకులాడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, మున్సిపల్ మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఆలే చిరంజీవి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, పాలకూర్ల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కాసుల వెంకటేశం, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు, చిలువేరు దుర్గయ్య, కట్ట కృష్ణ,గోషిక పురుషోత్తం, తడక సురేఖ, గోశిక నీరజ, ఉడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, గట్టు మొగలయ్య, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ,ఉబ్బు ఆంజనేయులు , బుడ్డ సురేష్ ,పాలెం అశోక్, కంచర్ల సరిత,వనం జయశ్రీ, గుజ్జుల సునీత, ఎడ్ల నిర్మల, ఊదరి శారద, భత్తిని విజయలక్ష్మి , బొడ్డు రేణుక, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, ఊదరి రంగయ్య, శ్రీధర్,ఒరగంటి భాను, వంగాల రామాకాంత్, బూత్ అధ్యక్షులు ఇటుకల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, చేకూరి సాయి, చెరుకు శివ,గోశిక భావన రుషి, బొడ్డు మల్లేశం, బొల్లమోని శ్రీశైలం, కానుగు శేఖర్, కానుగు కొండల్, కడారి ఝాన్సీ, దాసర్ల సత్తమ్మ, ఎర్రగొని ఐలమ్మ, తీగలి నరసమ్మ, ఎర్రగోని పద్మ, వెంకటమ్మ, పెంటమ్మ, కాసోజు సుగుణమ్మ, నవ్య, మాధగోని జయమ్మ ,జ్యోతి, సత్తమ్మ కంచర్ల శ్రీలత, అండాలు, సత్య ,ప్రసన్న ,మహేశ్వరి, ఉమా ,అశ్విని స్వాతి ,లత, నస్రిన్, యామిని, భాగ్యమ్మ ,రమ, దేవి ,జ్యోతి ,సరిత, రామాంజమ్మ ,మమత, సంపూర్ణ ,పద్మ ,శ్రీలత, శివాని, శిరీష ,లక్ష్మి, ఝాన్సీ, సుమతి, విజయలక్ష్మి, రాధా, వెన్నెల, శశి ,సుగుణమ్మ, జయ, మరియు వివిధ వార్డులలోని మహిళా మణులు సోదరులు మిత్రులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 2 :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని చౌటుప్పల సిపిఎం మండల మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం రోజున హైవే రోడ్డుమీద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు .తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద ఉన్న కేసులను ఉపసంహరించకోవాలని, కృష్ణారెడ్డి డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషాసిపిఎం మండల మున్సిపల్ కార్యదర్శి లు గంగాదేవి సైదులు, గోసిక కరుణాకర్ నాయకులు బండారి నరసింహ, చీరక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పొట్ట శీను, ఆకుల ధర్మయ్య, కొండే శ్రీశైలం, రత్నం శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, భారత రాజు, దశరథ, పాషా, చికూరి ఈదయ్య, ఎండి జానీ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శీను, మండల నాయకులు చింతల మణికంఠ తదితరులు పాల్గొన్నారు .

# మా సంఘం పేరుని వాడుకోవడం తగదు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు ఆకుల రవి యాదవ్



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్, ( మార్చ్ 2 )** మా సంఘం నుండి విడిపోయి కొంతకాలం పాటు వేరే పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్న వారు తిరిగి మళ్లీ మా సంఘం పేరును వాడుకోవడం తగదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు ఆకుల రవి యాదవ్ అన్నారు . బుధవారం ఆ సంఘం సమావేశాన్ని యాదగిరిగుట్టలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘాన్ని సుమారు 200 మందితో 1978లో స్థాపించామని అన్నారు. కాగా కొంతమంది తమతో విభేదించి, తమ సంఘంతో విడిపోయారని అన్నారు . వారు కొంతకాలం పాటు శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సెంట్రింగ్ మరియు తాపీ కార్మిక యూనియన్ అని పేరు పెట్టుకుని వారు మరో సంఘాన్ని నడుపుకున్నారని అన్నారు. కానీ మళ్ళీ ఇటీవల వారు మరి కొంతమందిని కలుపుకొని తమ సంఘం పేరు అయిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం పేరును వాడుకుంటూ ఈ సంఘం పేరున నూతన కమిటీ ఏర్పాటు అయినట్లు ప్రకటించడం సరి అయింది కాదని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . ఈ తాపీ కార్మిక సంఘం లో విభేదాలపై, సంఘం భవనం అంశంపై గతంలోనే తాము స్థానిక పోలీస్ స్టేషన్లో, కోర్టులో చట్టపరంగా పోరాడుతున్నామని అన్నారు. వారు ఇప్పటికైనా తమ సంఘం పేరును వాడుకోకుండా, వారు వేరే పేరును పెట్టుకోవాలని అన్నారు. లేకపోతే దీనిని తాము సహించేది లేదని దీనిపై న్యాయపరంగా పోరాడుతామని అన్నారు. తమ సంఘం నుంచి విడిపోయిన వారు తమ సంఘం పేరును మళ్లీ వాడుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే వారు తమ సంఘం పేరును మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శెట్టి గోపాల్ యాదవ్, అధ్యక్షులు ఆకుల రవి యాదవ్, ఉపాధ్యక్షులు పల్లెపాటి మాధవులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోనపాకల విటల్ హోలిదాసరి, సహాయ కార్యదర్శి పబ్బాల చంద్రయ్య వంశరాజ్, కోశాధికారి దూసెట్టి గోపాల్ గౌడ్, కార్యవర్గ సభ్యులు జక్కుల చంద్రయ్య యాదవ్,బండి అశోక్ గౌడ్ , మామిండ్ల నాగరాజు మాదిగ, పిన్నం సీతయ్య ముదిరాజ్, మాటూరి సోమేశ్ గౌడ్, చుక్కల బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ 11 న ఆలేరు లో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ

## - సభలో పాల్గొనున్న సీఎం రేవంత్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 2:** ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నా బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ కోసం ఆలేరు పట్టణంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో గ్రౌండ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని పై గా కేంద్ర ప్రభుత్వాన్ని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ అఖిల పక్షం తో పాటు తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ డిమాండ్ చేసింది,అందు లో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న సీఎం తో పాటుగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల నేతలు నిరసన కార్యక్రమాలల్లో పాల్గొన్నారు,





# యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సుదగాని శ్రీ హరి గౌడ్



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్, ( ఏప్రిల్ 2 )** యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సుదగాని శ్రీహరి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మొగుళ్ల రాజిరెడ్డి ప్రకటించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ , జనరల్ సెక్రటరీగా ఐరెని కృష్ణ , సహాయ కార్యదర్శిగా కొన్నే వెంకటేష్, కోశాధికారిగా దండేపోయిన గణేష్ , క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా డి రేణుక కార్యవర్గ సభ్యులుగా ఎస్ సంతోష, బి నవనీత, కే కనకరాజు తదితరులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజిరెడ్డి ప్రకటించారు. మాజీ అధ్యక్షులు గుడ్ల స్వామి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు . నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గాన్ని స్థానిక అడ్వకేట్లు అభినందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి నూతనంగా ఎన్నికైన వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.

# జనగాం గ్రామంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 02:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి అన్ని పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ప్రతి పేద కుటుంబం పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య,గడ్డం పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ జానీ, ఐఎన్టీయుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,ఎర్ర లక్ష్మయ్య,గడ్డం మల్లయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,సీపీఐ కార్యదర్శి కప్పల నర్సింహ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్ నాయకులు బెల్లంకొండ నర్సింహ, బైకని రాజు, తండా శ్రీను డీలర్ కోన్ రెడ్డి లక్ష్మయ్య లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం.


## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం






**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 2** పేదల ప్రజల పక్షపాతి కాంగ్రెస్ నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని,రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌకధరల దుకాణం ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం ని పంపిణీ చేసిన, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

# ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి, బిఆర్ఎస్ ఎత్తుగడ.. గాదె శివ చౌదరి...



**కూకట్ పల్లి ఏప్రిల్ 2 వెలుతురు:** రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకం విజయవంతం కావడంతో కావాలని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు హెచ్ సి యు భూముల విషయాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొత్త ఎత్తులు వేస్తున్నారని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి విమర్శించారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ హైదరాబాదులో చెరువులు కబ్జా చేసినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదు అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిధులు కేటాయించకపోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించదన్నారు. రెండు తోడు దొంగలే అని రెండు పార్టీలు తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్నాయని మండిపడ్డారు. అది ప్రభుత్వ భూమి. హెచ్ సి యు విద్యార్థులకు సంబంధం లేని విషయం అన్నారు.అధికారం పోయినప్పుడల్లా విద్యార్థుల భవిష్యత్తుతో టిఆర్ఎస్ బిజెపి చేలగాటమాడుతున్నాయని అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు సాధిద్దాం

- యాదగిరి పల్లి గౌడ సంఘం అధ్యక్షులు సీస కృష్ణ గౌడ్



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్, ( ఏప్రిల్ 2 )**

బహుజన చక్రవర్తి , బహుజన వీరుడు, గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులం కావాలని యాదగిరి పల్లి గౌడ సంఘం అధ్యక్షులు సీస కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి పల్లి గౌడ సంఘం భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా యాదగిరి పల్లి గౌడ సంఘం అధ్యక్షులు సీసా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న రాజుగా, రారాజుగా మహారాజుగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తూ, శత్రువులను గడగడ లాడించిన పోరాటయోధుడు, మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన ఆశయాలు సాధించేందుకు , ఆయన బాటలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు.V బహుజనులు పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన అన్నారు. ఆయన గౌడ జాతి గర్వించదగ్గ మహాయోధుడు అని బడుగు బలహీన వర్గాలకు బహుజనులకు ఆయన స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన చూపిన మార్గం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని అన్నారు. నేటి తరానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఆయన మార్గంలో ముందుకు సాగితే సమాజం అద్భుతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి పల్లి గౌడ సంఘం నాయకులు భీమ గాని మల్లేష్ గౌడ్ , శిఖ శ్రీనివాస్ గౌడ్, పాండవుల భాస్కర్ గౌడ్, సుదగాని శ్రీనివాస్ గౌడ్, తీగల చందు గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 02:**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని వెంకం భావి తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ రాజు వసంత కూతురు వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.మీ లాంటి నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాలాంటి వారి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని పేర్కొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు

- అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై కఠిన చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02**



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో ఆరు గ్యారంటీలా దరఖాస్తులు స్వీకరణ బీజేపీ

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 02**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలకు అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో ప్రధానమైన 4000/- ఆసరా పింఛన్, ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500/- అందిస్తామని హామీ ఇచ్చారు,హామీలు నెరవేర్చనందున వాటి అమలు కోసం బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరించడం జరిగింది. అలందే చెరువు గ్రామంలో



దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీవి అన్ని బుటకపు హామీలు.కాంగ్రెస్, బి.ఆర్.స్ పార్టీలు దొంగ హామీల తో అధికారంలోకి వచ్చారు అని అన్నారు. మర్రిబాయి తండాలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు. పుట్టపాక ముఖ్య అతిధి గా గ్రామంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలాల్లో జిల్లా నాయకులు వంగరి రఘు, మండల నాయకులు కుకూడాలా మహేందర్ రెడ్డి, సంపతీ సుధాకర్ రెడ్డి,బండామీది కిరణ్, బద్దం యాదయ్య,గుండా మల్లేశం,ఎలిజాల శ్రీను,కోడూరి బీరప్ప, ఈదుళ్ల కిరణ్, మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాములు , సీనియర్ నాయకులు ఆతుకూరి గిరి , భాజపా సీనియర్ నాయకులు కొర్ర నరేందర్ , సీనియర్ నాయకులు సురేపల్లి శివాజీ ,నెల్లికంటి శ్రీశైలం, శ్రీను, బాలరాజు, సునీల్, అనిల్, తిరుమలరెడ్డి, నరసింహ, వెంకటేష్, వినయ్ మర్రి బావి తండా బిజెపి గ్రామ అధ్యక్షులు చందర్ నాయక్ , బిజెపి సీనియర్ నాయకులు నవీన్ చారి , మాజీ గ్రామ అధ్యక్షులు మెగా సంతోష్ నాయక్ , సీనియర్ నాయకులు నాగరాజు , మేగవత్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఛత్రపతి శివాజీకి సమకాలికుడు

- పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ.


**కూకట్ పల్లి ఏప్రిల్ 2 వెలుతురు:**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఛత్రపతి శివాజీకి సమకాలికుడు అని పిఏసి చైర్మన్ , శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తా లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎం బి సి చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, గౌడ సోదరులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ, సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అన్నారు. సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించాడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పేర్కొన్నారు. సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగుల జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారని అన్నారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర

- పట్టణంలో భారీ ర్యాలీ..హాజరై పలువురు నేతలు...
- డిసిసి అధ్యక్షురాలు, ఇండస్ట్రీయల్ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి...
- మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్ చార్జి డాక్టర్ ఎ చంద్రశేఖర్...
- టిపిసిసి మెంబర్ ధనలక్ష్మి...





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 02:**

అంబేద్కర్ కు వ్యతిరేకంగా పార్లమెంటు అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమీత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఐ బి అతిధి గృహం నుండి జాతీయ రహదారిపై రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అన్న లక్ష్యం తో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.



జహీరాబాద్ పట్టణంలోనీ జాతీయ రహదారి పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రాజ్యాంగ ప్రతితో భారీ శోభా యాత్రను పట్టణ శివారు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ హోం మంత్రి అమిత్ షా, అంబేద్కర్ ను చూసి జీర్ణించుకోలేరని అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడుతుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జహీరాబాద్ పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల, దేశరా ప్రజలందరికీ ఫలాలు అందుతున్నాయని, అలాంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు..దేశంలో రాజ్యాంగాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. జై బాపు, జై భీమ్, జై సం విధాన్ అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, టి ఎస్ ఐ ఐ సి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి ధనలక్ష్మి, కోహీర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్ అహ్మద్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, బ్లాక్ ప్రెసిడెంట్ అర్షద్ అలీ, సామేల్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా , నాయకులు ఉగ్గేల్లి రాములు, ముర్జల్ , గౌస్ భాయ్, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టియుసిఏఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అందరికి ఆహార భద్రత దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 02:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అన్నారు.బుధవారం మొగడం పల్లీ మండలం మన్నాపూర్ గ్రామం,న్యాల్కల్ మండలం డప్పూర్ గ్రామం,కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామం కేంద్రాలల్లో రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే సంక్షేమ ప్రభుత్వమని, కోటీశ్వరుని కుటుంబమే కాకుండా,ఒక సామాన్యుడు బడుగు బలహీన వర్గాల ప్రజలు కూడా సన్న బియ్యం పంపిణీ చేసి వారి ఆకలి తీర్చా లని కోరికతో ఈ మహోన్నతమైన టువంటి ప్రతిష్టాత్మకమైన కార్య క్రమం ప్రారంభించారని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.రామ్ రెడ్డి, మండల తహశీల్దార్లు, ఎంపిడివో లు,సిడిసి చైర్మన్ ముబీన్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంలింగా రెడ్డి, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ యం.పి.పి.గుండా రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రాందాస్, మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ వైస్ యం.పి.పి లు వి.రాములు, షాకీర్ అలీ, కోహీర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంషీర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, న్యాల్కల్ మరియు కోహీర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, ముజామిల్, శ్రీనివాస్ రెడ్డి, హర్షద్ పటేల్, జమిలాలోద్దిన్, కోహీర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనిల్, అక్బర్, గోవర్ధన్ రెడ్డి, గాబ్రేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం కెసిఆర్ తో సమావేశామైన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 02:**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య నేతలతో మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు బుధవారం ఎర్రవెల్లి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శాసనసభ్యులు కేటీఆర్, మాజీ మంత్రి శాసనసభ్యులు హరీశ్ రావు, జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు, శాసనసభ్యులు చింత ప్రభాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, యువ నాయకులు, జహీరాబాద్ ఎమ్మెల్యే తనయుడు మిథున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02**



బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, వేసవికాలం అయినందున వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం

- **జిల్లా షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02**

జిల్లాలో ఈ నెల 5, 14 తేదీలలో నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణపై ఈ నెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్.3 లో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి, ఈ నెల 14వ తేదీన డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాల నిర్వహణ కొరకు జిల్లాలోని వివిధ దళిత సంఘాల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జనలో పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 02:**



బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఈరోజు న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పాల్గొని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణన లో కుల గణన చేపట్టాలని,తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో మరియు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42 శాతం పెంచుతూ చట్టం చేశారని ఈ 42 శాతాన్ని పార్లమెంట్ లో చట్టం చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వ రావు ఎస్పీ నాయుడు చేగోండి మురళి నక్క నాగరాజు యాదగిరి శ్రీను చిలుకూరి రాజేష్ హరితేజ కృష్ణ తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు

# 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి

- **పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం**
- **పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది : పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,



ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తిలక్ నగర్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ

- **చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు**
- **అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలు కు పంపిస్తాం**
- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వెలుతురు మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 02**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. సీపీ కాలనీ ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య విషయంలో డయాల్ 100 కాల్ కాని, స్థానిక పోలీసు వారికి సమస్య తెలిపినప్పుడు, సమాచారం అందించినప్పుడు మంచిర్యాల పట్టణ పోలీస్ వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై, పోలీసుల పనితీరుపై అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీట్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రస్తుత పరిస్థితి, జీవన విధానం ను అడిగి తెలుసుకుని ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా, నియంత్రణలో భాగంగా తిలక్ నగర్ లోని అనుమానస్పద ప్రాంతాలను మరియు ఇండ్లను, ఇంటి పరిసరాలను నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలుకు పంపిస్తామని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం

- **పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ**

**వరంగల్ జిల్లా వెలుతురు ఏప్రిల్ 02:**

ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. బుధవారం రోజున వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామం వద్ద జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాపన్న గురించి నేటి తరానికి చెప్పడంతో పాటు కష్ట జీవుల తరపున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ఆధాని, అంబానీ లాంటి కొద్ది మంది ధనవంతుల చేతుల్లో సంపద పోగు పడుతుందని అందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తి గా వారికి ఊడిగం చేస్తుందన్నారు. పేదల



సంఖ్య పెరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సర్వాయి పాపన్న , కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాల్నే వెంకట మల్లయ్య , వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల పెల్లి నరసయ్య , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మెరుగు వీరస్వామి , వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బాలగోయిన రాంబాబు , హనుమకొండ జిల్లా అధ్యక్షులు, గౌని సాంబయ్య , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, యమ గాని వెంకన్న , రాష్ట్ర గౌరవ సలహాదారులు గుణగంటి మోహన్ , గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్ , రాయపర్తి మండల గౌరవ అధ్యక్షులు, తీరాన సదానందం , పర్వతగిరి మండల ప్రధాన కార్యదర్శి గంధం సంపత్ , అయినవోలు మండల కార్యదర్శి గట్టు కార్తీక్ గౌడ్ , రాయపర్తి మండల ప్రధాన కార్యదర్శి పెద్దగోని సంపత్, పాల్గొని పాపన్న వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని కొండూరు కల్లుగీత కార్మిక సంఘం అభినందనలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది



# ‘మానస’ లో ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవం

## ఆటిజం పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఏడుకొంటున్న సవాళ్లపై సెమినార్

**వెలుతురు 02 ఏప్రిల్, కొత్తపేట:**

ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా “ఆటిజం పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర, ఎదుర్కొంటున్న సవాళ్లు” అనే అంశంపై సెమినార్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథి గా విచ్చేసిన హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. ఎం. విజయ సారథి మాట్లాడుతూ శిశువులు సంపూర్ణ ఆరోగ్యంతో జన్మించాలంటే, గర్భస్థ సమయంలో మనఃస్థితి అలవాట్ల విషయంలో తల్లులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రామకృష్ణా మిషన్ వారు కాబోయే తల్లుల కోసం నిర్వహిస్తున్న ఆర్యజానని కార్యక్రమాన్ని కొనియాడారు. ఆటిజం ఉన్న పిల్లలను వికలాంగులుగా కాకుండా ప్రత్యేక అవసరాలు, ప్రత్యేక ప్రతిభలు కల పిల్లలుగా చూడాలన్నారు. ఆటిజం ఉన్న పిల్లల్లో ఉన్న ప్రత్యేక ప్రతిభలు గుర్తించి, వారిని ప్రోత్సహించాలని సూచించారు. భూమి ఆకర్షణ శక్తిని కనుగొన్న ఐజక్ న్యూటన్, శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్స్టీన్, మన పురాణాల్లో అష్టావక్రుడు, నేటి తరంలో ఎలాన్ మాస్క్




వివిధ రకాల ఆటిజం లక్షణాలు ప్రేత్యేక ప్రతిభలు కలవారేనని గుర్తుచేశారు. ఆటిజం ఉన్న పిల్లల పెరుగుదలలో డాక్టర్లు, థెరపిస్టులకంటే తల్లుల పాత్రే అత్యంత కీలకమని పేర్కొన్నారు. సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో బయో కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. పావని కిరణ్మయి మాట్లాడుతూ శిశువుల రెండు మూడు నెలల వయస్సు ఉన్నప్పుడే వారు సరిగా నవ్వని పరిస్థితులలో ఆటిజం లక్షణాలు గుర్తించే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. పిల్లల పెరుగుదలలో తేడాలు లోపాలు ఉన్నట్లయితే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని, ప్రారంభ దశలోనే అవసరమైన చికిత్సలు అందించగలిగితే మానసిక పెరుగుదల, అభివృద్ధికి చేయూత అందించటం సాధ్యమని చెప్పారు. పిల్లలు రోజులో మూడు గంటలకంటే ఎక్కువ సేపు మొబైల్ వీక్షించినట్లయితే వారిపై దుష్ప్రభావం పడే అవకాశాలు ఎక్కువని సర్వేలలో తేలిందని చెప్పారు. కుటుంబాలు చిన్నవి కావటం, భార్యా భర్తలు ఇద్దరు ఉద్యోగాలు చేయటం వంటి కారణాలవల్ల పిల్లల ఎదుగుదల సమయంలో సరియైన సాంఘిక పరిస్థితులు కార్పించటంలో ఆటంకాలు, సవాళ్లు ఎదురవుతున్నావని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింటింగ్ అండ్ దియాగ్నోస్టిక్స్ లో శాస్త్రవేత్త డాక్టర్ నీరజ చిలుకోటి మాట్లాడుతూ జన్యుపరమైన రుగ్మతలు, అరుదైన వ్యాధుల మీద అధ్యయనం చేయటానికి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 16 కేంద్రాలను ఏర్పరచిందని పేర్కొన్నారు. అటిజం రావటానికి ఏ ప్రత్యేక జన్యువు కారణంగా గుర్తించపడలేదని, ప్రకృతి పర్యావరణ కారణాలు తోడవటంతో ఆటిజం కేసులు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. మెడికల్ జనెటిక్స్ అందుబాటులోకి రావటంలో అవసరమైన సందర్భాలలో డాక్టర్ల సలహా మేరకు క్రామోసోమల్ ఎర్రే, జీనోమ్ సీక్వెన్సింగ్ వంటి పరీక్షలు చేయించుకొంటే రుగ్మతలకు కారణాలను కొంతవరకు తెలుసుకొనే అవకాశం ఉన్నాదని పేర్కొన్నారు. అరుదైన వ్యాధులపై అధ్యయనం చేస్తున్న మరో శాస్త్రవేత్త డాక్టర్ అంజనా కర్ అరుదైన వ్యాధులు. మానసిక రుగ్మతలపై అవగాహన పెంపొందిచటం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింటింగ్ అండ్ దియాగ్నోస్టిక్స్ రూపొందించిన వీడియోలు ప్రదర్శించారు. అటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు అడిగిన పలు ప్రశ్నలకు అతిధులు సమాధానం ఇచ్చారు. దివ్యాంగజన పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో మానస సైకాలజీ డిపార్మెంట్ హెడ్ శ్రీమతి జకియా మస్రూర్, మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాలు అధ్యయన సంస్థ లో ఉపాధ్యాయులు, దివ్యాంగజన పిల్లల తల్లిదండ్రులు, థెరపిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

- ఆ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు



**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## హార్ట్ బ్రేకింగ్..
## హెచ్‌సీయూ భూముల వివాదంపై అనసూయ కామెంట్




**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**
హెచ్‌సీయూ విద్యార్థులకు పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం
### - వాతావరణశాఖ



**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**
మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లో 41 కనిష్టంగా రామగుండంలో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.

## కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఖర్చు పెడుతుంది

- కాంగ్రెస్ సర్కార్ పెండింగ్ లో ఉంచిన రేషన్ కార్డులను వెంటనే క్లియర్ చేయాలి.
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 02:**



రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు 40 రూపాయలు ఖర్చు పెడుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బిజెపి నాయకులు చొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్ణకొండ, కొలిమికుంట, భూపాలపట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని, ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని , దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. బియ్యంలో 75% సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి ,ముంజాల అశోక్,మద్ది శ్రీనివాస్, జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్,ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, దుర్మట్ల గంగరాజు, మునిందర్, , అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో పాపన్న 315 వ వర్ధంతి

- ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమశాఖ
- ముఖ్య ఆదిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- సర్దార్ సర్వాయి పాపన్న పెరు జనగామ జిల్లాకు పెట్టాలి
- జక్కే వీరస్వామి గౌడ్
- సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 02:**





బుధవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ ముఖ్య ఆదిథిగా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతు రాష్ట ప్రభుత్వం పాపన్న జయంతి వర్ధంతి వేడుకలు చేయటం హర్షించ దగ్గ విషయం అన్నారు.సమైక్య రాష్టంలో తెలంగాణ యోధులకు సరిఐన ప్రాధాన్యత లేకుండా పోయేదని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో పాపన్న కు సరియన గుర్తింపు వచ్చిందని పాపన్న ఛత్రపతి శివాజీ సమకాలికుడని చరిత్రలో అతనికి తగిన గుర్తింపు లేదని అందుకే పాఠ్యపుస్తకాల్లో అతని పూర్తి జీవిత చరిత్ర పెట్టాలని అప్పుడే బావి తరాలకు అతని గురించి తెలుస్తుందని ఒక బీసీ బహుజన వీరుని పోరాట స్ఫూర్తి నాటి రాచరిక నియంత పాలకు చరమ గీతం పాడి పేదల పక్షాన నిబడి కోట్లాది రాజ్యాధికారం చేజిక్కించుకొని పరిపాలించి సామాజిక న్యాయం సమన్యాయం పాటించాడని వీరస్వామి గౌడ్ కొనియాడారు.పాపన్న కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సర్వాయి పేట గ్రామంలో పుట్టటం కరీంనగర్ జిల్లాకే గర్వకారణం అని వీరస్వామి గౌడ్ కొనియాడారు. రాష్ట ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పెరు పెడతామని హామీ ఇచ్చారని ఇంత వరకు కూడా పెట్టటం లేదని ఈ వేదిక ద్వారా రాష్ట ప్రభుత్వం దృష్టికి తీసుక పోవాలని జిల్లా కలెక్టర్ గారికి సూచించారు.అనంతరం అలుగునూర్ బ్రిడ్జి పై నున్న పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జిల్లా ఆబ్కారీ శాఖ సూపరిండెంట్ శ్రీనివాస్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట సోషల్ మీడియా కన్వీనర్ గణపతి రాజ్ గౌడ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఆదిపెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా గౌడ సంఘాలనాయకులు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్ మాచర్ల అంజయ్య గౌడ్ తాళ్ళపెల్లి హరికుమార్ గౌడ్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘాల నాయకులు గణగాని సత్తన్న గౌడ్ సంపూనురు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు ఏప్రిల్ 02:**
పటాన్‌చెరు మండలం కర్దనూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

## శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న “కాట” దంపతులు



**పటాన్‌చెరు వెలుతురు ఏప్రిల్ 02:**
పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎల్లగోని విక్రమ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించడంతో పాటు, సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సేవకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని” తెలిపారు.

## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డ్డాకర్ శిల్పా రెడ్డి అరెస్ట్

- కాంగ్రెస్ నియంతృత్వపాలనకు పరాకాష్ట

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 02:**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు పూనుకున్న బీజేపీ మహిళా మోర్చా నాయకురాలను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం. చెట్లు నరికేస్తూ, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్టు చేస్తున్న కాంగ్రెస్ వైఖరి ఎమర్జెన్సీ చీకటి రోజులని గుర్తు చేస్తుంది... బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడే ప్రయత్నంలో రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం జరిగింది.. రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడిగె రమాదేవి, లత శ్రీ, అనిత, జ్యోతి, మరియు ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు పాల్గొన్నారు



బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తన కార్యాలయంలో హేమలత తో కలిసి ఎస్ఎఫ్ఐ లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు రాబోయే కాలంలో సఫై కార్మికులకు పూర్తిగా చేర్చుకొని నాకు నగర్ డివిజన్ ను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 02:**

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జి.వి రమణ....



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 02:**
కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ లోని రేషన్ షాప్ నెంబర్ 106 లో బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి నాయకులు జి వి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం నుండి నేటి వరకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 40 ఖర్చుపెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఐదు కిలోలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో మాత్రమే ఇస్తుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. అలాగే రేషన్ బియ్యం కోసం కేంద్రం నలభై రూపాయలు ఖర్చు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ఖర్చు చేసి నేడు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

## సీసీ రోడ్డు ప్రారంనించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్



**చండూరు వెలుతురు ఏప్రిల్ 02:**
బుధవారం రోజున చండూరు మున్సిపాలిటీ లోని నాలుగో వార్డు అయిన జంగాల కాలనీలో మన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి సీసీ రోడ్డు మంజూరు కావడం జరిగింది అట్టి రోడ్డును బుధవారం రోజున వేయించడం జరిగింది కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్ నల్గొండ ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు ,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి , ఇ రిగి వెంకటేశం బెల్లంకొండ శేఖర్,వెంకటేష్, కిరణ్ కుమార్,ఇరిగి ప్రశాంత్, ఇరిగి శంకర్ , పర్వతం బాలకృష్ణ పర్వతం నర్సిహ్మ పర్వతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పొడగింపు
### రాష్ట్ర ప్రభుత్వఉత్తర్వులు జారీ

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో , ఏప్రిల్ 2:**
తెలంగాణ రాష్ట్రంలో అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీ కరణపథకం (ఎల్ఆర్ఎస్)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడగింపుకు నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు తుది గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. దీంతో తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల లబ్దిదారులు హర్షం వ్యక్తం చేసుకున్నారు. కాగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ ఆర్ ఎస్ గడువు పెంపు విషయంలో మార్పు ఉండదని స్పష్టం చేశారు ,కానీ నేడు రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ పై స్పందన లేని కారణంగా ప్రభుత్వం మళ్లీ నెల రోజుల పాటు రాష్ట్రంలో ఎల్ ఆర్ ఎస్ కు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది,

## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

- విద్యార్థులను చితకబాదిన పోలీసులు




**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**

హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

- హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు
- రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**

ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

## ప్రొఫెసర్లపై లాఠీచార్జీ బాధాకరం

- రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్‌పాలన

**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**

విద్యావంతులైన ప్రొఫెసర్ల లాఠీచార్జీ చేయడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పచ్చని అడవిని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు. రేవంత్ సర్కార్ వల్ల ఏ వర్గం ప్రశాంతంగా లేదని విమర్శించారు. మొన్నటి నుంచి మూసీ పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్.. ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూముల రక్షణకు అన్ని వర్గాల ప్రజలు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**



విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

- వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర
- పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త
- విచారణలో విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**



వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

## తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

- భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది
- రేవంత్‌కు పాలన చేతకావడం లేదు : ఎమెల్సీ కవిత



**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**

సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.

## క్లైమాక్స్‌కు విస్తరణ ఎపిసోడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 2, ( వెలుతురు)**

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ ఎట్టకేలకు క్లైమాక్స్‌కు చేరుకుంది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణ వేళ మంత్రుల పోర్టుఫోలియోల్లో కూడా మార్పులు తప్పవంటూ ఒక చర్చ పొలిటికల్ సర్కిళ్ల చక్కర్లుకొడుతోంది. కొందరు మంత్రులు సైతం తమ శాఖలను మార్చాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారట. మరోవైపు మంత్రుల పనితీరు ఆధారంగా మార్పులు తథ్యమని బలమైన టాక్ గాంధీభవన్‌లో వినిపిస్తోంది. ఐతే ఎవరెవరి శాఖలు మారుతాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సామాజిక సమీకరణలంటూ నేతలు ట్విస్ట్ ఇస్తే.. పోర్టుఫోలియోలో ఛేంజెస్ అంటూ హైకమాండ్ రివర్స్ షాక్ ఇస్తోంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తామంటూ అధిష్టానం లీకులు ఇస్తోందనేది గాంధీభవన్‌లో వినిపిస్తోన్న గాసిప్.చాలాకాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై కన్‌క్లూజన్‌కు వచ్చేసింది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఇప్పటికే రాజ్‌భవన్‌కు ప్రభుత్వవర్గాలు సమాచారమిచ్చాయట. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్‌ఫోలియోలు కూడా మారుస్తారనే ప్రచారం మొదలైంది.. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొత్తగా నలుగురు మంత్రులు వచ్చి చేరాక .. శాఖల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. అయితే పాత మంత్రులు కొందరు తమ శాఖలను మార్చాలని కోరుతుండగా.. మరోవైపు సీఎం సైతం పనితీరు ఆధారంగా శాఖల మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి చెప్పి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారట ముఖ్యమంత్రి. ఇదే విషయంపై సహచర మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇండికేషన్ కూడా ఇచ్చారట.శాఖల విషయంలో కొందరు మంత్రులు కాస్త అసంతృప్తిగా ఉన్నారని గాంధీభవన్‌లో వినిపిస్తున్న టాక్. ముఖ్యంగా ఆర్థికశాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖను మార్చాలని కోరుతున్నారట. ఈ మధ్య కాలంలో ఫైనాన్స్ బిల్లులకు సంబంధించి పొలిటికల్ సర్కిళ్లలో రకరకాల చర్చలకు దారి తీస్తోంది. ఏకంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కమిషన్ల ప్రభుత్వమని.. బిల్లులు క్లియర్ చేయడానికి ఆర్థికశాఖ 20శాతం కమిషన్ తీసుకుంటుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎక్కువ అవుతుండటంతో.. ఆర్థికశాఖ నుంచి దూరంగా ఉండాలని భావిస్తున్నారట భట్టి. అందుకే ఈ శాఖ మరెవరికైనా ఇవ్వాలని కోరుతున్నారట.ఇక ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా తన శాఖ మార్చాలని హైకమాండ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారట. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సైతం తనకు శాఖ మార్చి విద్యాశాఖను ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు పొంగులేటి దగ్గర ఉన్న శాఖల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.ఇక ఇద్దరు మహిళా మంత్రులు సైతం తమ శాఖల్ని మార్పులు చేయాలని కోరుతున్నారట. మంత్రి సీతక్క తనకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కావాలని కోరుతున్నారు. ఒక ఎస్టీ మహిళగా తమ వర్గానికి చెందిన శాఖను ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నారు. మరో మహిళా మంత్రి కొండా సురేఖ సైతం తన దగ్గర ఉన్న దేవదాయ, అటవీశాఖ కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కావాలని కోరుతున్నారట.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొండా సురేఖకు ఈ శాఖ చేసిన అనుభవం ఉంది. అందుకే ఈ శాఖ కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న వారు సైతం శాఖల విషయంలో ముఖ్యమంత్రికి తమ ఆలోచనలను చెప్పారట. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ కావాలని బాహాటంగానే చెబుతున్నారు. మరోవైపు శాఖల పనితీరు.. కొందరు మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. శాఖల మార్పులు చేర్పులు చేయాలని సీఎం రేవంత్ కూడా గట్టి పట్టుదలతో ఉన్నారట. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాత, కొత్త వారికి శాఖల కేటాయింపుల సందర్భంగా మార్పులు, చేర్పులు ఖాయమనే చర్చ జరుగుతోంది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు. మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలు మార్చాలని కోరుతున్నారు. ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

## 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ.. వందే భారత్ ట్రైన్



**శ్రీనగర్, ఏప్రిల్ 2, ( వెలుతురు)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ-కాత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా-కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాత్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాత్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు.కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడవునా 38 సొరంగాలు ఉండగా, వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ-49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.

## మంత్రి పదవి రేసులోకి జానారెడ్డి ?

**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**

మంత్రి పదవుల రేసులోకి జానారెడ్డి వచ్చారు అయితే ఆయన కోసం కాదు రంగారెడ్డి జిల్లా కోసం ఆయన లేఖ రాశారు. మంత్రి వర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆయన లేఖ రాశారు. నల్లగొండ జిల్లాకు చెందిన జానారెడ్డి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కావాలని, హైకమాండ్ కు సిఫారసు చేయడం వెనుక అంతు బట్టని రాజకీయం ఉందని అనుకుంటున్నారు.రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మాత్రమే గెలిచారు. ఆయన మంత్రి పదవి కోసం సీరియస్ గా ప్రయత్నిస్తున్నారు. కానీ రెడ్డి సామాజికవర్గంలో ఎక్కువ మంది ఆశావహులు ఉండటంతో ఆయన పేరు పరిశీలనలోకి రావడం లేదు. జానారెడ్డి ఇప్పుడు పవర్ ఫుల్ గా కనిపిస్తూండటంతో ఆయనను మల్ రెడ్డి సంప్రదించినట్లుగా తెలుస్తోంది. ఆయన కోసం జానారెడ్డి లేఖ సాయం చేశారని భావిస్తున్నారు.

అదే సమయంలో మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశాలను కూడా దెబ్బకొట్టినట్లుగా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జానారెడ్డి మాటలు అర్థం కానట్లుగానే ఆయన రాజకీయం కూడా అర్థం కాదు. కానీ ఆ రాజకీయానికి లోతెక్కువ అందుకే ఆయన తన ఇద్దరు కుమారులను ఎంపీ ఎమ్మెల్యేలను చేశారు తాను కూడా చక్రం తిప్పుతున్నారు.



## చిరంజీవితో వినూత్నంగా వీడియో

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మెగా 157-వర్కింగ్ -టైటిల్ ఉగాది నాడు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన విషయం తెలిసిందే. చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలనూ, చిత్రబృందాన్ని పరిచయం చేస్తూ వినూత్నమైన వీడియోను మంగళవారం అనిల్ రావిపూడి విడుదల చేశారు. వీడియో ప్రారంభంలో దర్శకత్వ విభాగం సభ్యులు చిరంజీవి పంచబోయే వినోదాన్ని చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మాస్టర్ పాటపాడుతూ ఎంట్రీ- ఇవ్వగా, చిరంజీవి 'గోదారి గట్టు-' పాట నుంచి కొన్ని లైన్లు ఆలపించి ఎంటర్‌టైన్ చేశారు. ఇలా సాంకేతిక వర్గాన్ని పరిచయం చేస్తూ సగిన వీడియ మెగా అభిమానుల్లో జోష్ నింపింది.

## ఆలియా భట్‌తో పోల్చకండి ప్లీజ్....

### నటి షాలినీ పాండే వెల్లడి

బాలీవుడ్ నటి అలియాభట్‌తో తనని పోల్చి చూడటంపై తనకు ఏమాత్రం నచ్చలేదని నటి షాలినీ పాండే అన్నారు. తనని తనలా గుర్తిస్తే చాలని ఓఇంటర్వ్యూలో చెప్పారు. ప్రేక్షకులు నన్నెంతగానో ప్రేమిస్తున్నారు. వారి ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. కొంతమంది నన్ను నటి అలియాభట్‌తో పోలుస్తూ తమ ప్రేమను తెలియజేస్తున్నారు. మనకు ఇండస్ట్రీలో ఇప్పటికే ఒక అలియా ఉన్నారు. కాబట్టి, ఆమెలా మరొకరు అవసరం లేదు. ఆమెలా ఉండాలని వేరొకరు అనుకోరు. ఎందుకంటే, ఆమె అద్భుతమైన నటి. సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ ఆమె ఎంతో ఉన్నతంగా ఉంటారు. నేను కూడా ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందుతుంటానని అన్నారు. నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనేది నా ఉద్దేశం అని షాలినీ పాండే తెలిపారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి'తో ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. షాలినీ పాండే ఇటీవల నటించిన వెబ్‌సిరీస్ 'డబ్బా కార్టెల్'. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.



## చిరంజీవితో నాని సినిమా

### అంచాలను పెంచిన ప్రకటన





నేచురల్ స్టార్ నాని ఇప్పుడు హీరోగా కన్నా నిర్మాతగానే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. కారణం ఆయన చేసే ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. రీసెంట్‌గా కోర్ట్ అనే సినిమాతో పెద్ద విజయం సాధించారు. ఈ క్రమంలో నాని అంటే మంచి సినిమాలు చేస్తాడని ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు, కూడా ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతం నాని శైలేష్ కొలను దర్శకత్వంలో సొంత బ్యానర్ లో హిట్3 సినిమా చేస్తున్నాడు. అలానే ది ప్యారడైజ్ అనే చిత్రంలోను నటిస్తున్నాడు. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాని తన ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు.త్వరలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ ప్రాజెక్ట్ చేయనుండగా, దీనికి నాని సహ నిర్మాతగా వ్యవహరించను న్నారు. ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు బాగా ఉన్నాయి. అందుకు కారణం ఈసారి మళ్లీ రక్తం పారాల్సిందే అంటూ శ్రీకాంత్ చాలా వయెలెంట్ సినిమా చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీని గురించి తాజా ఇంటర్వ్యూలో నాని మాట్లాడు తూ.. చిరంజీవి గారు అనగానే డ్యాన్స్, యాక్షన్ అని మనం ఒక అభిప్రాయానికి వచ్చేశాం..కానీ ఆయన అంతుకుమించి.. చిరంజీవి కేవలం అది మాత్రమే కాదు.. ఆయన్ని ప్రతి ఫ్యామిలీలో ఒక మెంబర్‌గా భావిస్తాం.. కానీ ఆ విషయాన్ని మనం మర్చిపోయి వేరే దేనిపైన ఫోకస్ చేస్తున్నాం. ఇప్పుడు శ్రీకాంత్ మ్యాడ్‌నెస్‌ని చిరంజీవి గారి సినిమా అంటే అది చాలా సూపర్ కాంబో.. అసలు నా లైఫ్‌లో చిరంజీవి గారి లాంటి స్థాయి వ్యక్తిని పెట్టి నేను ఓ సినిమా తీస్తానని ఎప్పుడూ ఊహించలేదు.. కానీ అనుకో కుండా ఇది కుదిరింది.. ఇది గొప్ప బాధ్యతగా భావిస్తున్నా.. ఖచ్చితంగా ది బెస్ట్ ఇస్తాం అంటూ నాని కామెంట్స్ చేశారు. ప్రస్తుతం నాని చేసిన కామెంట్స్‌తో మూవీపై అంచనాలు అమాంతం పెరిగాయి. నాని, చిరంజీవికి ఈ ప్రాజెక్ట్ మెమోరబుల్‌గా ఉండడం ఖాయమని అంటున్నారు.. ఈ వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## రెండో సినిమా ప్రకటించిన నీహారిక

### సంగీత్ శోభన్‌తో తదుపరి చిత్రానికి రెడీ

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ- కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు- ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు. గతంలో ఈ ముగ్గురు కలిసి అద్భుతాలు చేయగా, ఇప్పుడు ఫీచర్ ఫిల్మ్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈ ప్రాజెక్ట్‌కి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




## అద్భుత చిత్రరాజం..ఆదిత్య 369

### అప్పట్లో ఆదిత్య-369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది.

దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమరాఉ చాటింది. ఈ సినిమా గురించి ... ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహించారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు- ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్‌ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్ అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటుకాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.





## సిమ్రాన్ ఇద్దరు చెల్లెళ్లు హీరోయిన్స్ అని తెలుసా.. ఒక చెల్లి చిన్న వయస్సులోనే సూసైడ్

ఇప్పటి తరం వారికి సిమ్రాన్ అంటే పెద్దగా తెలియకపోవచ్చు కాని 90,2000 సంవత్సరాలలో సిమ్రాన్ ఓ ఊపు ఊపేసింది. తెలుగులో, తమిళంలో స్టార్ హీరోయిన్ గా రాణించిన సిమ్రాన్ టాలీవుడ్ స్టార్ హీరోలు అందరితో కలిసి పని చేసింది. అయితే సిమ్రాన్ ప్రేమ, పెళ్లికి సంబంధించి అప్పట్లో అనేక ప్రచారాలు నడిచేవి. తెలుగులో ఓ స్టార్ హీరోతో ప్రేమలో పడిందని, ఆ హీరో కూడా ఆమెతో ప్రేమలో మునిగితేలడంతో పాటు ఇద్దరు పెళ్లి చేసుకోవాలని కూడా అనుకున్నారని వార్తలు వచ్చాయి. అయితే హీరోయిన్స్‌ని పెళ్లి చేసుకోవడం హీరో తండ్రికి నచ్చకపోవడంతో సిమ్రాన్ ఆ హీరోని వివాహం చేసుకోలేకపోయిందని ఓ టాక్. మరోవైపు కమల్ హాసన్‌తో కలిసి బ్రహ్మచారి, పంచతంత్రం, పమ్మల్ కె.సంబంధం వంటి సినిమాల్లో నటించింది సిమ్రాన్. ఆ సమయంలోనే కమల్‌తో సిమ్రాన్ రిలేషన్‌లో ఉందంటూ వార్తలు కూడా వచ్చాయి. ఇద్దరి మధ్య ఏం జరిగిందో ఏమో కాని వారు బ్రేకప్ చెప్పుకున్నారు. ఇక రాజ సుందరంతోను సిమ్రాన్ రిలేషన్ షిప్‌లో ఉందనే ప్రచారం నడిచింది. కమల్‌తో కలిసి సిమ్రాన్ ఓ లిప్‌లాక్ సన్నివేశంలో నటించగా, అది నచ్చని రాజ సుందరం ఆమెకి బ్రేకప్ చెప్పాడట. రాజ సుందరంతో బ్రేకప్ తర్వాత సిమ్రాన్ దీపక్ బగ్గా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో పలు షోలకు సిమ్రాన్ జడ్జీగా వ్యవహరిస్తున్నారు. ఇక సిమ్రాన్‌కి ఇద్దరు చెల్లెళ్లు ఉండగా, వారిద్దరు కూడా తెలుగులో క్రేజీ హీరోయిన్‌లు అన్న విషయం చాలా మందికి తెలియదు. సిమ్రాన్ ఇద్దరు చెల్లెళ్ల పేర్లు మోనాల్, జ్యోతి ఆనంద్. వీరిద్దరు ఇండస్ట్రీలో ఓ మేర రాణించారు. మోనాల్ తమిళంతో పాటు తెలుగులోను నటించింది.. బద్రి తమిళ రీమేక్ సినిమాలో నటించింది మోనాల్. 2001లో వచ్చిన ఇష్టం సినిమాలో కూడా మోనాల్ నటించింది. కాగా.. మోనాల్ కేవలం 21 ఏళ్లకే సూసైడ్ చేసుకుని చనిపోయింది. చెన్నైలోని తన ప్లాట్‌లో ఉరేసుకుని చనిపోవడం అప్పట్లో కలకలం రేపింది.ఆమె ఆత్మహత్యకు కొరియోగ్రాఫర్ ప్రసన్న సుజిత్ కారణమని ఆమె సోదరి సిమ్రాన్ గతంలో ఆరోపించింది.

## రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

- త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు




**అమరావతి, ఏప్రిల్2( వెలుతురు):**
రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై–కోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజా – గొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణ పనులు పూర్తియయ్యిపోయాయి. దీంతో బైపాస్ క్రాస్ అయ్యేప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకుపోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ జరుగుతుంది. తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో సమావేశం అయ్యి ఇదే అంశంపై చేర్చించారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ మాట్లాడుకుని, నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ ప్రస్తుతం బైపాస్ ఆపేసి, నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తిచేయాలంటే మరో 15 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. అయితే, తొలుత బైపాస్ పూర్తిచేయడానికే పచ్చ జెండా ఊపారు.. దీంతో ఈ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. వర్షాలు మొదలయ్యే లోపు జూన్ ఆఖరుకు బైపాస్ పెండింగ్ పనులు అని పూర్తయ్యి అందుబాటు–లోకి రానుంది.

## ఆంధ్రలో తొలి బర్డ్‌ఫ్లూ మరణం

- వ్యాధి సోకి చిన్నారి మృతి




**పల్నాడు, ఏప్రిల్2 ( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటుం–బం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు–వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- సమయాన్ని పొడిగించిన యాజమాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్2( వెలుతురు):**
హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిముషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. నండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు



**శ్రీకాకుళం, ఏప్రిల్2( వెలుతురు):**
శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాలలో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లీరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి SP చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గంటపాటు ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది.తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై FIR నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని FIR లు వేయాల్సి వస్తాదో అని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్యమం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డీఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై FIR లు వేస్తామంటే అదే పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లీరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్లామని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్లామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారిగా ఉంటున్నామనిఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ం
ఇలా మాపై కేసులు పెట్టి ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్లు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్ట్జ్ అక్రమంగా తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై FIR నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కాకాని పేరును A4గా చేర్చారు. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్‌లో అక్రమంగా వైట్ క్వార్ట్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు క్వారీ వద్ద నిరసన చేపట్టారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తనపై తప్పుడు కేసు పెట్టారని ఇప్పటికే ఆరోపించిన కాకాని ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో కాకాని అందుబాటులో లేరు. మరి పోలీసుల నోటీసులపై ఏ విధంగా స్పందిస్తారు? విచారణకు హాజరు అవుతారా లేదా ఉన్న ఉత్కంఠ నెలకొంది.

# జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు



**విశాఖపట్టణం, ఏప్రిల్2( వెలుతురు):**
జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కళ్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కళ్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి.
పవన్ కళ్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజికవర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది.శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైద్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు. అంబేద్కర్, పూలే సిద్ధాంతాలతో ప్రభావితమైన శివశంకర్ శ్రీకాకుళంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి పేదలకు, బలహీన వర్గాల విద్యార్థులకు గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 2018లో ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాలుపంచుకొంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన అధికార ప్రతినిధిగా ఉన్నారు. కానీ శివశంకర్ కు ఇంత వరకూ పార్టీ పదవి తప్ప ఎలాంటి పదవి దక్కలేదు.మరో కీలక నేత బొలిశెట్టి సత్యనారాయణ. ఈయన విశాఖపట్నానికి చెందిన నేత. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుండి 16వ లోక్‌సభకు పోటీ చేయలేకపోయారు. ఆయన 2014 భారత సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు. ఆయన వృత్తి రీత్యా వ్యాపారవేత్త. తర్వాత జనసేనలో చేరి కీలకంగా మారారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనపార్టీలో చేరి ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు జనసేన గొంతుగా మారారు. పవన్ కళ్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఆయన సమర్థించుకుంటూ వస్తున్నారు. కానీ గత పది నెలల నుంచి ఆయన పెద్దగా యాక్టివ్ లేకపోవడం గమనార్హం. ఎందుకంటే.. పదవి వస్తుందని ఆశపెట్టుకున్న బొలిశెట్టి సత్యనారాయణ గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో పాటు నామినేటెడ్ పదవి కూడా రాకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన తాను జనసేనలోనే కొనసాగుతానని, పవన్ కళ్యాణ్ వెంటే నడుస్తానని చెబుతున్నారు.

## ప్రమాదమే...
## హత్య కాదంటున్న పోలీసులు



**రాజమండ్రి, ఏప్రిల్2( వెలుతురు):**
తూర్పు గోదావరి జిల్లాలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై మిస్టరీ ఇంకా వీడలేదు. అయితే ఆయన హైదరాబాద్ నుంచి రాజమండ్రికి బుల్లెట్ పైన రావడంతో విజయవాడ వచ్చేసరికి నీరసంగా కనిపించారని ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. ఆయన మీద వస్తున్న ఆరోపణలను ఎస్ ఐ సుబ్బారావు కొట్టిపారేశారు. ఎందుకు దూర ప్రాంతం ప్రయాణించినందున వడదెబ్బ తగిలి ఉండవచ్చని, తాము విశ్రాంతి తీసుకోవాలని కోరినా వినలేదని చెప్పారు. నీరసంగా ఉన్న పాస్టర్ ప్రవీణ్ ను ఎస్ఐ సుబ్బారావు గమనించి రామవరప్పాడు రింగ్ రోడ్డు సమీపంలోని పార్కులో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మూడు గంటల విశ్రాంతి తీసుకున్న తర్వాత టీ కూడా ప్రవీణ్ తాగారని చెబుతున్నారు. అక్కడే ఉన్న టీ కొట్టు యజమాని బుల్లెట్ బండికి హెడ్ లైట్ ఊడిపోవడంతో దానిని తాడుతో కట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాడుతో కడితే నిలబడదని భావించి ఇనుప చువ్వను తెచ్చేందుకు టీ కొట్టు యజమాని వెళ్లారు. ఎస్.ఐ సుబ్బారావు కూడా రాత్రికి ఇక్కడ లాడ్జిలో విశ్రాంతి తీసుకుని రేపు ఉదయం బైక్ పై వెళ్లవచ్చని పాస్టర్ ప్రవీణ్ ను కోరారు. హెడ్ లైట్ లేకుండా జాతీయ రహదారిపై రాజమండ్రి వరకూ ప్రయాణించడం కష్టమని కూడా సుబ్బారావు ప్రవీణ్ కు సూచించారు. అన్నింటికీ కూల్ గా నే సమాధానమిచ్చిన పాస్టర్ ప్రవీణ్ తలాడించడంతో ఎస్ ఐ సుబ్బారావు తాత్కాలికంగా రిపేర్ చేయించుకుని వెళ్లాలని కూడా సూచించారని చెబుతున్నారు... కానీ టీ కొట్టు యజమాని, ఎస్ఐ సుబ్బారావులు పక్కకు వెళ్లడంతో పాస్టర్ ప్రవీణ్ వినకుండా రాజమండ్రికి వేగంగా బయలుదేరి వెళ్లారు. తనకు రాజమండ్రిలో అత్యవసర పని ఉండటంతోనే పాస్టర్ ప్రవీణ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అదే ఆయన పాలిట మృత్యువుగా మారింది. ఒకవైపు నీరసం, మరొకవైపు వడదెబ్బ వెరసి కలసి పాస్టర్ ప్రవీణ్ ప్రమాదానికి గురయ్యారని పోలీసులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. మరొక వైపు పాస్టర్ ప్రవీణ్ ది హత్యగా ఆరోపిస్తున్న వారు తమ వద్ద ఆధారాలుంటే సమర్పించాలని,వాటి ప్రకారం చర్యలు తీసుకుంటామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ తెలిపారు. దాదాపు రెండు వందల సీసీ కెమెరాలను పరిశీలించడం, ప్రత్యక్ష సాక్షులను విచారించిన తర్వాత అలసటతో బయలుదేరిన ప్రవీణ్ మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com